క్లుప్తంగా

కరాటే పోటీల్లో మెడల్స్



మెడల్స్ సాధించిన విద్యార్థులు

రామడుగు: మండల కేంద్రంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సామాజిక సేవా ఆధ్వర్యంలో ఉచిత కరాటేలో శిక్షణ పొందిన ఏడుగురు విద్యార్థులు కరీంనగర్ జిల్లా కేంద్రంలో గౌరు నారాయణరెడ్డి మెమోరియల్ కప్ ఫస్టు నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్–2024లో మెడల్స్ సాధించినట్లు శిక్షణ కేంద్రం నిర్వాహకులు జెట్టుపల్లి అనిల్‌కుమార్ తెలిపారు. జట్టుపల్లి శ్రీశాన్ గోల్డ్, నాగి రుషి, జట్టుపల్లి శాన్విక సిల్వర్ మెడల్స్, ఆరెపల్లి రష్మిత, నాగి శివాణి, జట్టుపల్లి తాన్విక బ్రాస్ మెడల్స్ సాధించినట్లు తెలిపారు. మెడల్స్ గెలుపొందిన విద్యార్థులను కరాటే గ్రాండ్ మాస్టర్ వసంతకుమార్ అభినందించారు. కార్యక్రమంలో జిల్లా యువజన అవార్డు గ్రహీత గజ్జెల అశోక్, కరాటే మాస్టర్ క్యాస రాజశేఖర్, నాగి లక్ష్మీరాజం, ఆరెపెల్లి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థినుల సమస్యలు పరిష్కరించాలి

శంకరపట్నం: కేశవపట్నం బీసీ బాలికల హాస్టల్‌ను ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామారపు వెంకటేశ్ ఆదివారం సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థినుల సమస్యలను తెలుసుకున్నారు. బెడ్స్, మరుగుదొడ్లకు తలుపులు లేక ఇబ్బందులు పడుతున్నారని, హాస్టల్‌లో విద్యార్థినుల సంఖ్య పెంచి మౌలికవసతులు కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కనకం సాగర్, తదితరులు ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేయాలి

హుజూరాబాద్: అధికార, ప్రతిపక్ష పార్టీల ఆధిపత్యం కోసం హుజూరాబాద్ నియోజకవర్గంలో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేయకుండా ఏడాదిగా కాలయాపన చేస్తున్నారని వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిలుకూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. ప్రొటోకాల్ పేరుతో లబ్ధిదారులను ఇబ్బంది పెట్టకుండా వారం రోజుల్లో పంపిణీ చేయనకుంటే లబ్ధిదారులతో కలిసి ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అగ్నిప్రమాద బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఎలాంటి కొర్రీలు పెట్టకుండా రూ.రెండు లక్షల రుణమాఫీ చేయాలన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు వెల్మారెడ్డి రాజిరెడ్డి, నాయకులు మైదం శెట్టి యుగంధర్, కుమార్ స్వామి పాల్గొన్నారు.

'దళితబంధు' నిధుల విడుదలలో ప్రభుత్వం విఫలం



హుజూరాబాద్: హుజురాబాద్ నియోజకవర్గంలో దళితబంధు లబ్ధిదారులకు రెండో విడత నిధులు విడుదల చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జనతాదళ్(సెక్యులర్) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి అన్నారు. హుజూరాబాద్‌లో ఆదివారం మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ఏమైందని ఎద్దేవా చేశారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోని సొమ్ముపై కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్రీజింగ్ ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దళితుల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌బీఎం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి సమ్మయ్య మాదిగ, నాయకులు సందేల వెంకన్న పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణమాఫీ చేయాలి



వీణవంక: అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని బీజేపీ యూత్ నాయకుడు బొబ్బల కరుణాకర్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండలంలోని మల్లన్నపల్లి గ్రామంలో మాట్లాడారు. రుణమాఫీలో అడ్డగోలు ఆంక్షలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురి చేస్తుండటంతో రైతులు బ్యాంకుల చుట్టు తిరుగలేక పోతున్నారని వాపోయారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలుపుకోవాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని కోరారు.

డబుల్ రోడ్డు నిర్మించాలని నిరసన



నిరసన తెలుపుతున్న గ్రామస్తులు, తదితరులు

మానకొండూర్: మండలంలోని చెంజర్ల – పచ్చునూర్ రోడ్డు వర్షాలకు అధ్వానంగా మారింది, డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రంగు సంపత్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని కొండపల్కల గ్రామస్తులు రహదారిపై నాటు వేసి నిరసన తెలిపారు. ఏళ్లుగా రహదారిని పట్టించుకునే నాథుడు లేడని ఆవేదన వ్యక్తం చేశారు. దారిపై ప్రయాణం చేయడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు, కొండపల్కల పెద్ద గ్రామం ఇక్కడి నుంచి ఎరడపల్లి, గంగిపల్లి, చెంజర్ల, పచ్చునూర్, మద్దికుంట, ఎలుబాక, కెల్లెడ, దేవంపల్లి గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న నాయకులే నేడు అధికారంలో ఉన్నారు ఇప్పటికైనా ప్రజల ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు. రోడ్డు నిర్మించకుంటే భవిష్యత్‌లో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. చిత్తశుద్ధి ఉంటే పార్టీలకు అతీతంగా అందరూ కలిసి రావాలని, గ్రామంలో అనేక సమస్యలున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జనగామ శంకర్‌గౌడ్, ముదిరాజ సంఘం అధ్యక్షుడు బండి సంపత్, మాజీ వార్డు సభ్యులు దూలం తిరుపతిగౌడ్, బొల్లం శ్రీనివాస్, గట్టు రాజు, కదారి రమేశ్, రేగుల పోచాలు, ఏరుకొండ లక్ష్మయ్య, వాసాల బానుచందర్, పెద్దపల్లి, బ్రహ్మాచారి, గాజుల రాజు, మియాపురం మట్టపల్లి అంజి, మోహన్, లంబు సంపత్‌రెడ్డి, బాబుజానీ, మహిళలు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● నాగిరెడ్డిపూర్ కార్యదర్శికి వీడ్కోలు

గంగాధర: మండలంలోని నాగిరెడ్డిపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి బదిలీపై వెళ్తున్న అమీర్‌కు తాజామాజీ పాలకవర్గం సభ్యులతో పాటు పంచాయతీ సిబ్బంది ఆదివారం వీడ్కోలు సమావేశం నిర్వహించి సన్మానించారు. పనిచేసిన రోజుల్లో అన్నివిధాలా సహకరించిన పాలకవర్గానికి, పంచాయతీ సిబ్బందికి, ప్రజలకు అమీర్ కృతజ్ఞతలు తెలిపారు.

● వెంకటేశ్వరపల్లి కార్యదర్శికి..

జమ్మికుంట: మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ప్రత్యూషరెడ్డి ఇల్లందకుంట మండలం మల్యాల జీపీకి బదిలీ అయ్యారు. ఈసందర్భంగా గ్రామస్తులు ఆదివారం వీడ్కోల్ సమావేశం ఏర్పాటు చేసి ప్రత్యూషరెడ్డిని శాలువాతో సన్మానించారు.

● అటవీ అధికారులకు..

చొప్పదండి: అటవీశాఖ చొప్పదండి సెక్షన్ అధికారిగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన భరణి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డిని మండలంలోని సామిల్ యజమానులు ఆదివారం ఘనంగా సన్మానించారు. జిల్లా అటవీశాఖ అధికారి బాలమణి హాజరై అటవీ అధికారుల సేవలను కొనియాడారు. రేంజ్ అధికారి షౌకత్ హుస్సేన్, సెక్షన్ అధికారి శ్రీనివాస్, సామిల్ అసోషియేషన్ అధ్యక్షుడు లక్ష్మినారాయణ, యజమానులు కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, సంతోశ్, తిరుపతిగౌడ్, ఎల్లయ్య, రాజేందర్, సతీశ్, శ్రీనివాస్, రాజనర్సు, లింగయ్య, రాములు పాల్గొన్నారు.

● రమేశ్‌కు డాక్టరేట్

చిగురుమామిడి: మండల కేంద్రానికి చెందిన బొల్లి రమేశ్ ఉత్తరప్రదేశ్‌లోని జేఎస్ యూనివర్సిటీ నుంచి కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో డాటా మైనింగ్‌పై పీహెచ్‌డీ పూర్తిచేసి డాక్టరేట్ సాధించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ ప్రముఖులు, విద్యావంతులు, యువకులు రమేశ్‌ను ఘనంగా సన్మానించారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్, తదితరులున్నారు.

● ఏఈఈగా ఎంపికైన రైతుబిడ్డ

సైదాపూర్: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించిన ఫలితాల్లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌గా మండలంలోని పెరుకపల్లికి చెందిన పోతరాజు నవీన్ ఎంపికయ్యాడు. పోతరాజు విజయ–మల్లయ్య చిన్నకుమారుడు చిన్నప్పటి నుంచి ప్రభుత్వ విద్యా సంస్థల్లో చేశాడు. నవీన్ ఉన్నత ఉద్యోగం సాధించడంతో గ్రామస్తులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

● పొట్టిశ్రీరాములు పేరు తొలగించొద్దు

ఇల్లందకుంట: తెలుగు విశ్వవిద్యాలయానికి అమరజీవి పొట్టిశ్రీరాములు పేరును తొలగించొద్దని ఆర్య వైశ్య మహాసభ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు చిదురాల నగేశ్‌గుప్తా అన్నారు. తెలుగు ప్రజలంతా కలిసికట్టుగా ఉండాలని ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని, ఆయన త్యాగం భవిష్యత్ తరాలకు అందించాలంటే విశ్వవిద్యాలయానికి పొట్టిశ్రీరాములు పేరు కొనసాగించాలని కోరారు.

శంకరపట్నం: మండలంలోని కరీంపేట గ్రామంలో ఆదివారం సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మురుగు కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లారు. క్రీడాప్రాంగణాల వద్ద మొక్కలు నాటారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, విద్యా సామగ్రి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు లింగమూర్తి అందజేశారు.

● కెపాసిటర్లు బిగించుకోవాలి

సైదాపూర్: మండలంలోని ఎగ్లాస్‌పూర్‌లో ట్రాన్స్‌ఫార్మర్‌పై లోడింగ్ కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం నివారించేందుకు ఏఈ ఆంజనేయులు ఆదివారం 15 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ బిగించారు. విద్యుత్ పంపుసెట్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు.

● ప్రజల పక్షాన ఉద్యమించాలి

చిగురుమామిడి: మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ శక్తి కేంద్రం సమావేశం నిర్వహించారు. పార్టీ ఆదేశాల మేరకు బూత్ అధ్యక్షులు, ముఖ్యకార్యకర్తల సమావేశంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రజల పక్షాన నిలబడి పనిచేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్ కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. సమావేశంలో రేకొండ శక్తికేంద్రం ఇన్‌చార్జి పడాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నియామకం

సైదాపూర్: ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం సైదాపూర్ మండల అధ్యక్షుడిగా వెన్నంపల్లికి చెందిన మారుపాక తిరుపతిని ఏకగ్రీవంగా నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు మామిడి మహేందర్ తెలిపారు. మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన ఎన్నికల సమావేశంలో మండల కమిటీని నియమించామన్నారు. గౌరవ అధ్యక్షుడిగా రిటైర్డ్ టీచర్ గొల్లపెల్లి కనకయ్య, అధ్యక్షుడిగా మారుపాక తిరుపతి, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, సుద్దాల నర్సింగ్, ఆనంద్, ప్రధాన కార్యదర్శులుగా కర్ణాకర్, లక్ష్మీనారాయణ, రవీందర్, సురేశ్, సంయుక్త కార్యదర్శులుగా శ్రీనివాస్, సందీప్, అశోక్, కోశాధికారిగా కొమురయ్యను నియమించినట్లు తెలిపారు. ఎన్నికల సమావేశంలో ఆల్ ఇండియా కమిటీ జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొంకూరి మధు, రాష్ట్ర కార్యదర్శి కొమురయ్య, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జలపతి పాల్గొన్నారు.

రైతు సంఘం జిల్లా అధ్యక్షుడిగా కాంతాల శ్రీనివాస్‌రెడ్డి

చిగురుమామిడి: మండలంలోని ఇందుర్తి గ్రామానికి చెందిన కాంతాల శ్రీనివాస్‌రెడ్డి రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆదివారం నిర్వహించిన సమావేశంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి తెలిపారు. శ్రీనివాస్‌రెడ్డి సీపీఐ కార్యకర్తగా, గ్రామ కార్యదర్శిగా, మండల కౌన్సిల్ సభ్యునిగా రైతు సంఘం మండల కన్వీనర్‌గా అనేక ఉద్యమాలు, పోటారాలు చేశారన్నారు. శ్రీనివాస్‌రెడ్డికి ఉన్న కమిట్‌మెంట్‌కు జిల్లా రైతు సంఘం అధ్యక్ష బాధ్యతలు అప్పగించినట్లు స్వామి తెలిపారు. రానున్న రోజుల్లో రైతుల సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తానని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శ్రీని వాస్‌రెడ్డి ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

బీఎస్పీ సైదాపూర్ అధ్యక్షుడిగా అశోక్

సైదాపూర్: బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) సైదాపూర్ మండల అధ్యక్షుడిగా పాడిశెట్టి అశోక్‌ను నియమించినట్లు సిద్దిపేట్ జిల్లా బీఎస్పీ ప్రధాన కార్యదర్శి శంకర్ ఆదివారం ప్రకటించారు. గతంలో మండల అధ్యక్షుడిగా పని చేసిన రాజును హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్‌గా నియమించామన్నారు. మండలంలో బీఎస్పీ బలోపేతానికి కృషి చేస్తానని అశోక్ పేర్కొన్నారు.

బీబీజే యువజన కమిటీ



ఎన్నికైన బేడ బుడిగ జంగం సభ్యులు

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట బేడ బుడిగ జంగం యువజన కమిటీని సంఘం సభ్యులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా రమేశ్, గౌరవ అధ్యక్షులుగా విజయసిద్ధార్థ, సంపత్, ఉపాధ్యక్షులుగా మల్లేష్, అనిల్, ప్రధాన కార్యదర్శిగా విభూది మహేందర్, కోశాధికారులుగా క్లోం తిరుపతి, చల్ల కుమార్, సలహా దారులుగా టేకు గోపి, కిన్నెర యాదగిరి, క్లోం వెంకటేశ్, క్లోం శివాజీ ఎన్నికయ్యారు. ఎన్నికైన సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.



వీణవంక మండలం చల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1985-86 విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జమ్మికుంట: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల 2003–04 పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఇరవై ఏళ్ల తర్వాత అందరూ ఒక్కచోట కలిసి ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చిన్నానాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా కేక్‌కట్ స్వీట్లు పంపిణీ తినిపించుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నరేశ్, రాము, అక్బర్, నావాజ్, అంజు, సతీష్, కిట్టు , శేఖర్, శృతి ,సంధ్య, మానస, లత, స్వప్నతోపాటు తదితరులు పాల్గొన్నారు.

39ఏళ్ల తర్వాత..

వీణవంక: నూనుగు మీసాల వయస్సులో విడిపోయినవారు 39 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడంతో వారి ఆనందానికి అవదుల్లేకుండా పోయాయి. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. దీనికి మండలంలోని చల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేదికైంది. 1985–86 పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పొద్దంతా ఆట, పాటలతో గడిపారు. అనంతరం చదువునేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీచర్లు గంగాడి రాజిరెడ్డి, రామ్‌కుమార్, మదన్‌మోహన్, రాజయ్య, సుధాకర్, విద్యార్థులు అన్నపూర్ణ, పద్మ, జయప్రకాశ్, భైరెడ్డి సురేందర్‌రెడ్డి, తౌడు శ్రీనివాస్, వీరారెడ్డి, తాటిపల్లి శ్రీనివాస్, సదాశివారెడ్డి, జక్కు ఎల్లయ్య, మధుసూదన్‌రెడ్డి, గాజంగి శంకర్, కాంతాల సంపత్‌రెడ్డి ఉన్నారు.



జమ్మికుంట: 2003-04 విద్యార్థులు

గోపాల్‌రావుపేట శివాలయంలో 'బోయపాటి' పూజలు

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామ శివాలయంలో ఆదివారం సినీ డైరెక్టర్ బోయపాటి శ్రీను ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగాజాతీయ యువజన అవార్డు గ్రహీత, గ్రామానికి చెందిన అలువాల విష్ణు ఆధ్వర్యంలో యువకులు బోయపాటిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు కిరణ్‌కుమార్, మహేశ్వర్, యువకులు కొలిపాక కమలాకర్, గుండి రాజేశ్వర్, కొలిపాక మల్లేశం, ప్రవీణ్, చందు, మనోజ్, సంపత్ పాల్గొన్నారు.



డైరెక్టర్ బోయపాటి శ్రీనును సన్మానిస్తున్న గోపాల్‌రావుపేట యువకులు

హార్టికల్చర్ విద్యార్థిని సన్మానించిన ప్రణవ్



పావనిని సన్మానిస్తున్న వొడితెల ప్రణవ్

వీణవంక: మండలంలోని మామిడాలపల్లి గ్రామానికి చెందిన మూల పావని బీఎస్సీ(హార్టికల్చర్) విద్యార్థిని అమెరికాలో ఉన్నత చదువుకు ప్రభుత్వం తరుపున ఎంపికై ంది. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ పావని ఇంటికి వెళ్లి ఘనంగా సన్మానించారు. కుటుంబ నేపథ్యం, చదువు వివరాలను తెలుసుకున్నారు. మోడల్ స్కూల్‌లో పదో తరగతి వరకు చదివి అమెరికాలో మాస్టర్స్ చేయడానికి అవకాశం కలుగడం అభినందనీయమన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడమే ప్రభుత్వ ధ్యేయమని, చదువు కోసం రూ.55.50 లక్షలు ప్రభుత్వమే ఖర్చు భరిస్తుందని, రాష్ట్రం నుంచి నలుగురు విద్యార్థులను ఎంపిక చేశారని, ఇందులో వీణవంక నుంచి పావని ఎంపిక అవ్వడం గర్వకారణమని కొనియాడారు. పావని తల్లిదండ్రులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హిమ్మత్‌నగర్ కొండాల్‌రెడ్డి, తాళ్లపల్లి తిరుమలేశ్, మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, తిప్పారపు సంపత్ ఉన్నారు.

రైల్వే సమాచారం

జమ్మికుంట నుంచి ప్రతిరోజు నడిచే రైళ్ల సమాచారం

జమ్మికుంట – కరీంనగర్, బల్లార్షా(ఎగువ) వైపు

12761:	తిరుపతి– కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్	05.26 గంటలకు
17003:	రామగిరి మేము ఎక్స్‌ప్రెస్– కాజీపేట్– సిర్‌పూర్ టౌన్	06.05 గంటలకు
17011:	ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ –హైదరాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	07.55 గంటలకు
17033:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్ – భద్రాచలం టూ బల్లార్షా	10.01 గంటలకు
12757:	కాగజ్‌నగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ –సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	10.43 గంటలకు
12721:	దక్షిన్ ఎక్స్‌ప్రెస్ – హైద్రాబాద్ టూ హాజరాయ్ నిజామోద్దిన్	(రాత్రి)1.44 గంటలకు
12771:	రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్– సికింద్రాబాద్ టూ రాయ్‌పూర్ జంక్షన్	(రాత్రి)1.04 గంటలకు
12791:	ధానాపూర్ ఎక్స్‌ప్రెస్– సికింద్రాబాద్ టూ ధానాపూర్	11.34 గంటలకు
116093:	లక్నో ఎక్స్‌ప్రెస్(బుధ,శని)– ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో జంక్షన్	18.08 గంటలకు
17233:	భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ – సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	18.25 గంటలకు
17035:	కాజీపేట్ బల్లార్షా ఎక్స్‌ప్రెస్– కాజీపేట్ టూ బల్లార్షా	23.18 గంటలకు

జమ్మికుంట – కాజీపేట్, వరంగల్(దిగువ) వైపు రైళ్లు

12772:	రాయ్‌పూర్ సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్– రాయ్‌పూర్ టూ సికింద్రాబాద్	04.11 గంటలకు
17234:	భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ – సిర్‌పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	05.44 గంటలకు
17036:	బల్లార్షా కాజీపేట్ ఎక్స్‌ప్రెస్– బల్లార్షా టూ కాజీపేట్	07.20 గంటలకు
17012:	ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ – సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	13.55 గంటలకు
17034:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్ సిర్పూర్ టౌన్ టూ భద్రాచలం	14.45 గంటలకు
16032:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది,సోమ,గురు) – శ్రీమాతా వైష్ణోదేవి కత్రా టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	15.34 గంటలకు
16094:	లక్నో ఎక్స్‌ప్రెస్ (మంగళ, శుక్ర)–లక్నో జంక్షన్ –ఎంజీఆర్ చెన్నైసెంట్రల్	16.09 గంటలకు
12758:	కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్– సిర్‌పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	16.30 గంటలకు
12792:	సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్– దానాపూర్ టూ సికింద్రబాద్	17.42 గంటలకు
12722:	దక్షిణ్ ఎక్స్‌ప్రెస్– నిజామొద్దీన్ టూ హైదరాబాద్ జంక్షన్	23.19 గంటలకు
17004:	రామగిరి ఎక్స్‌ప్రెస్ –బల్లార్షా టూ కాజీపేట్	19.09 గంటలకు
12762:	కరీంనగర్ తిరుపతి ఎక్స్‌ప్రెస్(గురు,శుక్ర) కరీంనగర్ టూ తిరుపతి	20.24 గంటలకు

ఘనంగా ఫ్రెండ్‌షిప్ డే



ఫ్రెండ్‌షిప్ బ్యాండ్స్ కట్టుకుంటున్న దివ్యాంగులు



స్వీట్లు తినిపించుకుంటున్న స్నేహితులు



చిగురుమామిడి మండలం రేకొండ మిలీనియం యూత్ అసోసియేషన్ సభ్యులు

హుజూరాబాద్: పట్టణంలోని డిగ్రీ కళాశాల ఆవరణలో ఆదివారం స్నేహితుల దినోత్సవం జరుపుకున్నారు. 60 ఏళ్లకు పైగా స్నేహం కొనసాగిస్తున్న వృద్ధులు కేక్ కట్ చేసి, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. వృద్ధుల మైనప్పటికీ స్నేహాన్ని మర్చిపోలేదని, స్నేహమే ఇప్పటికీ తమలో ఉత్సాహం నింపుతుందన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు కుసుమ సారంగపాణి, ఎండీ మునీరుద్దీన్, రాముడి జన్నయ్య, కొలిపాక సారయ్య, సాదుల రవీందర్ బాబు, ముక్క మొగిలి, సోమ విద్యానంద్, రంగు పండరి, బెల్లి వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని సాయి మానసిక దివ్యాంగుల పాఠశాలలో ఆదివారం ఫ్రెండ్ షిప్ డే ఘనంగా జరుపుకున్నారు. ఒకరికొకరు ఫ్రెండ్‌షిప్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈసందర్భంగా ఆశ్రమ పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు సూత్రపు బచ్చిరాములు మాట్లాడుతూ.. దివ్యాంగుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికి తీయాలని, స్పెషల్ టీచర్స్ దివ్యాంగులకు బోధించాలని, స్నేహభావంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: మండలంలోని రేకొండ గ్రామంలో మిలీనియం యూత్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం స్నేహితుల దినోత్సవం నిర్వహించారు. పదేళ్లుగా గ్రామంలో ఎవరికైనా కష్టం వస్తే ముందుండి ఆదుకుంటున్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన యువకులు మిలీనియం యూత్ అసోసియేషన్‌ను స్థాపించి అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా తోటి స్నేహితులు, గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు మేమున్నామంటూ అండగా ఉంటున్నారు. ఈ కార్యక్రమంలో మిలీనియం యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు తిప్పారపు సురేశ్, ప్రధాన కార్యదర్శి చిప్ప తిరుపతి, ఉపాధ్యక్షుడు పరిపాటి మహిపాల్‌రెడ్డి, సహాయ కార్యదర్శి అప్పాల రమేశ్, కోశాధికారి లంకసిరి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు చాడ రాజిరెడ్డి, గంగ్రతి రాజు, దుద్దేల శ్రీనివాస్, తీగల శ్రీనివాస్, పడాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

హుజూరాబాద్: మానవ వికాస వేదిక 20 ఏళ్ల ఉత్సవ సభ కరపత్రాన్ని ఆదివారం స్థానిక విజ్ఞాన వికాస కేంద్రంలో ఆవిష్కరించారు. సెప్టెంబర్ 14, 15 తేదీల్లో హైదరాబాద్‌లోని హ్యూమనిస్ట్ సెంటర్‌లో నిర్వహించనున్న మానవ వికాస వేదిక ఇరవై ఏళ్ల ఉత్సవ సభలను విజయవంతం చేయాలని పలు సంఘాల నాయకులు కోరారు. కార్యక్రమంలో హ్యూమనిస్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంటాల బుచ్చయ్య, నాయకులు చొడమల్ల నాగరాజు, సందేల వెంకన్న, వేల్పుల మల్లేశ్, కలువల మల్లయ్య, రాజేందర్, రాజు, ఏనూరి అశోక్, సుధాకర్, వెంకటేశ్, బొడ్డు స్వామి, సమ్మయ్య, రఫీ పాల్గొన్నారు.



హుజూరాబాద్: కరపత్రం ఆవిష్కరిస్తున్న నాగరాజు, వెంకన్న, తదితరులు

మాల మహానాడు ధర్నా పోస్టర్



గంగాధర: పోస్టర్ ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్, మహేందర్, తదితరులు

గంగాధర: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా 7, 8, 9 తేదీల్లో మాల మహానాడు ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించనున్న ధర్నా పోస్టర్‌ను గంగాధర మండల శాఖ ఆధ్వర్యంలో మధురానగర్ చౌరస్తాలో ఆదివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాలమహానాడు మండలశాఖ అధ్యక్షుడు తాళ్ల సురేశ్ మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చేసుకునే అధికారం రాష్ట్రాలకు ఉందని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగంలోని ఆర్టికల్ 341కు వ్యతిరేకమని, వర్గీకరణకు వ్యతిరేకంగా నిర్వహించే ధర్నాకు మాలలందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు తాళ్ల శ్రీనివాస్, జవ్వాజి మహేందర్, ముద్దం రమేశ్, తుమ్మల లక్ష్మణ్, తాళ్ల అంజయ్య, తాళ్ల లక్ష్మణ్, కిషన్, రామయ్య, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.